క్లుప్తంగా

విద్యార్థుల స్టడీ టూర్



బైసన్‌కుంట సమీపంలో గడ్డి క్షేత్రంలో విద్యార్థులు, అధికారులు

జన్నారం: కవ్వాల్ టైగర్‌జోన్ జన్నారం అడవుల్లో దండేపల్లి మండలం గుడిరేవు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు స్టడీ టూర్‌కు వచ్చారు. రేంజ్ అధికారి సుష్మారావు ఆధ్వర్యంలో డీఆర్వోలు తిరుపతి, సాగరిక, బీట్ అధికారి లాలుబాయి, రహీమోద్దీన్‌లు పలు ప్రాంతాల్లో విద్యార్థులను తీసుకెళ్లి అవగాహన కల్పించారు. జన్నారంలో బట్టర్‌ప్లై గార్డెన్, గొండుగూడ బేస్ క్యాంపు, బైసన్‌కుంట, గడ్డి క్షేత్రాల వద్దకు వెళ్లి పరిశీలించారు. అక్కడే భోజనం చేశారు. అడవుల రక్షణ, వన్యప్రాణులు, అభివృద్ధి పనులు, అడవుల వల్ల కలిగే ప్రయోజనాల గురించి అధికారులు వివరించారు.

సభ్యత్వ నమోదు



సభ్యత్వం తీసుకున్న సభ్యులు

బెల్లంపల్లి: స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద బుధవారం టీఎన్‌జీవో సభ్యత్వ నమోదు నిర్వహించగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది తప్పనిసరిగా సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. అనంతరం బెలంపల్లి యూనిట్ పరిధిలో ఉన్న రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, బీసీ సంక్షేమ, మెడికల్ అండ్ హెల్త్ కార్యాలయాల్లో పనిచేస్తున్న నాన్ గెజిటెడ్ ఉద్యోగులు సభ్యత్వం తీసుకున్నారు. కార్యక్రమంలో టీఎన్‌జీవో జిల్లా కార్యదర్శి రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాబురావు, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, యూనిట్‌సభ్యులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



ఆవిష్కరిస్తున్న నాయకులు

నస్పూర్: ఎస్సీ సబ్‌ప్లాన్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 5, 6, 7 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించే అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం (డీహెచ్‌పీఎస్) రెండో జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి దేవి పోచన్న విజ్ఞప్తి చేశారు. నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆయన మాట్లాడారు. అనంతరం మహా సభలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లింగం రవి, నాయకులు గునిగంటి నర్సింహారావు, నక్క వెంకటస్వామి, మరుపల్లి రవి, జీపీ రావు, వేల్పుల తిరుపతి, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

క్రాస్ కంట్రీ ఎంపిక పోటీలు



పోటీలను ప్రారంభిస్తున్న రఘునాథ్ రెడ్డి

మంచిర్యాలటౌన్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జిల్లాస్థాయి క్రాస్ కంట్రీ ఎంపిక పోటీలు నిర్వహించారు. పోటీలను ఉమ్మడి జిల్లా ఒలింపిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.రఘునాథ్‌రెడ్డి ప్రారంభించారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సాంబమూర్తి, మారయ్య, అథ్లెటిక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బాబురావు, కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

మంచిర్యాలఅర్బన్: ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలో 60శాతం మార్కులతో రెండు సంవత్సరాల కాలపరిమితి గల కోర్సుల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు పాలిటెక్నిక్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశం పొందటానికి బ్రిడ్జి కోర్సు సెషన్ 2025–26 సంవత్సరానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు. బ్రిడ్జి కోర్సు ప్రవేశం కోసం మంచిర్యాల ప్రభుత్వ ఐటీఐలో ఈ నెల 18నుంచి 30వరకు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. బ్రిడ్జి కోర్సు ఐటీఐ మార్కులు, మెరిట్ ప్రాతిపదికన ఎంపిక జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు మంచిర్యాల ఐటీఐలో సంప్రదించాలన్నారు.

టీచర్లపైనే భారం..!



అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు(ఫైల్)

- అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీలు
- భర్తీ కాని టీచర్లు, ఆయా పోస్టులు
- సేవలకు ఆటంకం
- సర్దుబాటుతో అదనపు భారం

మంచిర్యాలటౌన్: జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో 430 టీచర్లు, ఆయాల పోస్టుల ఖాళీలతో నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. చిన్నారులు, గర్భిణులు, కిశోర బాలికలకు సరైన పౌష్టికాహారం అందించడంతోపాటు చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్య అందించడంలో ఆటంకం ఏర్పడుతోంది. చిన్నారులను కేంద్రాలకు తీసుకొచ్చి సరైన పౌష్టికాహారం అందించేందుకు.. టీచర్ పోస్టు ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సమీపంలోని మరో కేంద్రం టీచర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించి నిర్వహిస్తున్నారు. దీంతో రెండు కేంద్రాల్లో పూర్తి స్థాయిలో సేవలు అందించడం కష్టంగా మారుతోంది. పౌష్టికాహార లోపాల గుర్తింపునకు పోషణ మాసం, పోషణ అభియాన్ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తుండగా.. సిబ్బంది కొరతతో ఆశించిన లక్ష్యం నెరవేరడం లేదు. ప్రతీ అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారుల ఎత్తు, బరువు, భుజం కొలతలు తీసుకుని ఆరోగ్య స్థితిని నమోదు చేసి పౌష్టికాహార లోపంతో ఉన్నవారిని గుర్తించి ప్రత్యేకంగా పౌష్టికాహారం అందించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా.. సిబ్బంది కొరతతో అవేవీ అందడం లేదు.

ప్రతీ నెల ఖాళీలు..

అంగన్‌వాడీ కేంద్రాల్లో పని చేస్తూ 65ఏళ్లు పైబడిన టీచర్లు, ఆయాల ఉద్యోగ విరమణతో ప్రతీ నెల ఖాళీల సంఖ్య పెరుగుతోంది. ఈ ఏడాది జూలై ఒకటో తేదీ నాటికి 65ఏళ్లు పైబడిన టీచర్లు, ఆయాలు విధులకు హాజరు కావొద్దని ప్రభుత్వం ఆదేశించింది. జూలై నుంచి డిసెంబర్ వరకు జిల్లావ్యాప్తంగా 13 మంది టీచర్లు, 122 మంది ఆయాలు 65 ఏళ్లు పైబడడంతో వారిని రిటైర్మెంట్‌గా ప్రకటించేశారు. ప్రతీ నెల కొందరు చొప్పున రిటైర్మెంట్లు కొనసాగుతుండడం, గతంలో ఉన్న ఖాళీలు భర్తీ చేయకపోవడం వల్ల ఖాళీల సంఖ్య పెరుగుతోంది. విరమణ పొందిన వారికి ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్లు ఇప్పటికీ ఇవ్వకపోగా, విధులకు రావొద్దని ఆదేశించింది. వృద్ధాప్య పింఛన్లు ఇస్తామని చెప్పినా అవీ రావడం లేదని విరమణ పొందిన వారు వాపోతున్నారు. ఖాళీలు భర్తీ చేయాలని డిమాండ్లు వస్తున్నా అధికారులు ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదు. దీంతో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ టీచర్లు, ఆయాలపై భారం పడుతోంది. చిన్నారులు, గర్భిణులు, కిశోర బాలికలకు పౌష్టికాహారం పంపిణీ, ఆరోగ్య స్థితి పరిశీలన వంటివి అంగన్‌వాడీ కేంద్రాల ద్వారానే నిర్వహిస్తారు. ప్రతీ లబ్ధిదారుకు సక్రమంగా పౌష్టికాహారం పంపిణీ జరగాల్సి ఉండగా, ఖాళీలతో సేవలపై ప్రభావం పడుతోంది. 2011 జనాభా ప్రకారం ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాలు అంతే సంఖ్యలో ఉండగా, పెరిగిన జనాభాతో లబ్ధిదారుల సంఖ్య పెరిగి టీచర్లపై అధిక భారం పడుతోంది. మరోవైపు బూత్ స్థాయి అధికారులుగా, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల కార్యక్రమాల బాధ్యతలు అంగన్‌వాడీ టీచర్లకు అప్పగిస్తున్నారు. ఖాళీలు భర్తీ చేస్తేనే లబ్ధిదారులకు ప్రయోజనం కలుగుతుంది.

జిల్లాలోని కేంద్రాల వివరాలు

పోస్టు	మంజూరు	పనిచేస్తుంది	ఖాళీలు
టీచర్లు	969	900	69
ఆయాలు	969	608	361
మొత్తం	1938	1,508	430

ఖాళీల భర్తీకి చర్యలు



జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాల పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటాం. గతంలో ఉన్న, రిటైర్మెంట్‌తో ఏర్పడిన ఖాళీల భర్తీకి ఉన్నతాధికారులకు నివేదిస్తాం. ఖాళీగా ఉన్న స్థానాలను సమీపంలో ఉన్న అంగన్‌వాడీ టీచర్లకు అదనపు బాధ్యతలు అప్పగించి నిర్వహిస్తున్నాం. చిన్నారులు, లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశాం. ప్రతీ లబ్ధిదారుకు పౌష్టికాహారంతోపాటు చిన్నారులు కేంద్రాలకు వచ్చేలా చూస్తున్నాం.

– రౌఫ్‌ఖాన్, జిల్లా సంక్షేమశాఖ అధికారి, మంచిర్యాల

విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలి



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈవో

నెన్నెల: కస్తూరిబా పాఠశాలలో విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా విద్యాధికారి యాదయ్య అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీని బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు సమ్మెలో ఉన్నందునా పాఠశాల స్థితిగతులను పరిశీలించారు. విద్యార్థినులకు భోజనం వడ్డించే క్రమంలో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థినులతో మాట్లాడారు. విద్యార్థినులు ఐఎఫ్‌పీ ప్యానెల్స్‌ను ఉపయోగించి పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. ఇంటర్మీడియట్ కోసం ఏర్పాటు చేస్తున్న నూతన భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత ఏఈ, కాంట్రాక్టర్లకు సూచించారు. విద్యార్థినులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వంట సామగ్రికి సంబంధించిన వస్తువులు ఎక్స్‌పైర్ డేట్ తప్పనిసరిగా చెక్ చేయాలని నిర్వాహకులకు తెలిపారు. మధ్యాహ్న భోజనం ముందుగా సిబ్బంది తిన్న తర్వాతే విద్యార్థినులకు వడ్డించాలన్నారు. అనంతరం వంటగదిని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థినులకు భోజనాలు పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు. విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల రిజిష్టర్, స్టాక్ రిజిష్టర్ పరిశీలించారు. విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని కోరారు.

ఘనంగా అయ్యప్ప మండల పూజా మహోత్సవం



పూజల్లో పాల్గొన్న భక్తులు

రామకృష్ణాపూర్: అయ్యప్ప మండల పడి పూజా మహోత్సవాన్ని స్థానిక శ్రీ కోదండ రామాలయం ఆలయ ప్రాంగణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, లక్ష్మీ గణపతి హోమం, మహా పూర్ణాహుతి తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా అయ్యప్ప నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. గురుస్వామి గడ్డం రమేశ్ ఆధ్వర్యంలో దివ్య పదునెట్టాంబడి కలశపూజ నిర్వహించారు. అయ్యప్పస్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జాబ్‌మేళా సద్వినియోగం చేసుకోవాలి

పాతమంచిర్యాల: ఉపాధి కల్పన శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎ.రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఐ కళాశాలలో బుధవారం మెడ్‌ప్లస్ సంస్థ-కరీంనగర్ నిర్వహించిన మినీ జాబ్‌మేళాలో 96మంది నిరుద్యోగ అభ్యర్థులకు ఆఫర్ లెటర్స్ ఇచ్చినట్లు, 220పోస్టులకు గాను 187మంది హాజరు కాగా వారి అర్హతలను బట్టి 96మందిని ప్రాథమికంగా ఎంపిక చేశామన్నారు. కార్యక్రమంలో ఐటీఐ కళాశాల శిక్షణ అధికారి దత్తాత్రి, మెడ్‌ప్లస్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

రోడ్డు మీద కూరగాయల అమ్మకాలు సాగించొద్దు



మాట్లాడుతున్న శ్వేత

బెల్లంపల్లి: రోడ్డు మీద కూరగాయల విక్రయాలు సాగించొద్దని బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ శ్వేత పేర్కొన్నారు. కూరగాయల వ్యాపారులతో బుధవారం ఆమె మాట్లాడారు. అంబేడ్కర్ చౌరస్తా వద్ద నుంచి బజారు ఏరియాలో రోడ్డు మీదకు వచ్చి కూరగాయల విక్రయించడం వల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయని తెలిపారు. ఆ తీరుగా కూరగాయల అమ్మకాలు చేస్తున్న వ్యాపారస్తులకు బంకర్ స్థలంలో మార్కెట్ ఇచ్చినట్లు తెలిపారు. రోడ్డు మీద కూరగాయలు అమ్ముతున్న వ్యాపారస్తులు రెండు రోజుల్లోగా వారికి కేటాయించిన స్థలంలో విక్రయాలు సాగించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాసరావు, టీపీఓ చంద్రశేఖర్, ఏఈ అక్షిత్, ఆర్వో ప్రవీణ్, ఆర్ఐ సునిల్, మున్సిపల్ కౌన్సెలర్ గెల్లి రాజలింగు, వ్యాపారులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

మంచిర్యాలటౌన్: జిల్లాలోని మైనారిటీ మహిళలు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అందిస్తున్న ఉచిత కుట్టు మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత గల మహిళలు ఈ నెల 31వ తేదీలోపు వెబ్‌సైట్ www. tgobmms. cgg. gov. inలో దరఖాస్తు చేసుకొని, దరఖాస్తు ప్రతిని కలెక్టరేట్ భవనంలోని మొదటి అంతస్తులో గల ఎఫ్–5లోని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో అందించాలని తెలిపారు. అభ్యర్థులు తెల్లరేషన్ కార్డు/ఆహార భద్రత కార్డు కలిగి గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2లక్షల వార్షిక ఆదాయం కలిగి ఉండాలని తెలిపారు. ఆధార్‌కార్డు, 18–55సంవత్సరాల వయస్సు, కనీస విద్యార్హత 5వ తరగతి ఉండాలని, ఆసక్తి అర్హత గల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.


‘ఎస్సీ వర్గీకరణపై కుట్రలు తిప్పికొట్టాలి’



మాట్లాడుతున్న సతీష్‌మాదిగ

మందమర్రిరూరల్: ఎస్సీ వర్గీకరణపై మాలలు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టడానికి, ఎస్సీ వర్గీకరణ అమలు కోసం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై పోరాటానికి మాదిగ జాతి సిద్ధంగా ఉండాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బురి సతీష్‌మాదిగ పిలుపునిచ్చారు. ప్రభుత్వ కళాశాల ఆవరణలో బుధవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. ప్రతీ మండలస్థాయిలో ఎమ్మార్పీఎస్ కమిటీలు ఏర్పాటు చేస్తామని, ఎస్సీ వర్గీకరణ అమలు చేసేంతవరకు ఉద్యమం ఆగదని హెచ్చరించారు. వెంటనే కోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య, మందమర్రి మండల ఇన్‌చార్జి జీడి సారంగం, నాయకులు శివకుమార్, రాజ్‌కుమార్, అఖిల్, అనిల్, ప్రసాద్, మురారి తదితరులు ఉన్నారు.

‘రైతులను అయోమయానికి గురి చేయొద్దు’



మాట్లాడుతున్న నాయకులు

జన్నారం: కడెం నీటి విడుదల గురించి అత్యుత్సాహం కనబరుస్తూ తమ ఉనికి కాపాడుకునే ప్రయత్నంలో రైతులను అయోమయానికి గురి చేయొద్దని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీఖాన్ ఆరోపించారు. మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. కడెం ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు యాసంగి పంటకు నీటి విడుదల గురించి సంబంధించి బీఆర్ఎస్ నాయకులు రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. రైతుల సంక్షేమం కోసం ఎమ్మెల్యే కడెం ప్రాజెక్టును రూ.9.40కోట్లతో మరమ్మతు చేయించినట్లు తెలిపారు. అలాంటి నేతకు సలహాలు ఇచ్చే స్థానంలో బీఆర్ఎస్ నాయకులు లేరని ఆరోపించారు. సమావేశంలో జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజశేఖర్, శంకరయ్య, ఫసీఉల్లా, ఇసాక్, లక్ష్మీనారాయణ, సతీశ్, గంగాధర్ ఇందయ్య, సుధాకర్‌నాయక్, మహిళా అధ్యక్షురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీఈఆర్ క్లబ్‌లో మహిళలకు ముగ్గుల పోటీలు



ముగ్గులు వేస్తున్న మహిళలు

మందమర్రిరూరల్: సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మందమర్రి ఏరియాలోని సీఈఆర్ క్లబ్‌లో సేవా సమితి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను సేవా సమితి ఏరియా అధ్యక్షురాలు స్వరూపరాణి ప్రారంభించారు. ముగ్గుల పోటీలతో పాటు మహిళలకు బాస్కెట్, బాంబ్ ఇన్ బ్లాస్ట్, త్రో బాల్, దీపాలంకరణ పోటీలు నిర్వహించారు. ఈ నెల 20న మందమర్రిలోని సింగరేణి ఆసుపత్రిలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు వెల్‌బేబీ షో నిర్వహించనున్నట్లు, పోటీలో పాల్గొనే వారి వివరాలు ఏరియా పర్సనల్ విభాగం ఆఫీస్‌లో తెలియజేయాలని, పోటీల్లో గెలుపొందిన వారికి ఈ నెల 23న సింగరేణి డే సందర్భంగా సింగరేణి హైస్కూల్ మైదానంలో నిర్వహించే వేడుకల్లో బహుమతుల ప్రదానం ఉంటుందని ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ తెలిపారు. కార్యక్రమంలో డీవై పీఎం ఆసీఫ్, డీస్ క్లబ్ మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి



మాట్లాడుతున్న నాయకులు

రామకృష్ణాపూర్: సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని ఐఎఫ్‌టీయూ అనుబంధ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మానందం డిమాండ్ చేశారు. స్థానిక సివిల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన గేట్‌మీటింగ్‌లో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో విఫలమైందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 19, 20, 21తేదీల్లో మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, మహేష్, మల్లేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ వేతనాలు ఇవ్వాలి

మందమర్రిరూరల్: సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని ఐఎఫ్‌టీయూ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు తలపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఏరియాలోని ఐఎఫ్‌టీయూ ఆఫీస్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ వేతనాలు చెల్లించేలా జేబీసీసీఐలోని సంఘాలు కృషి చేయాలని కోరారు. 24నుంచి హైపవర్ వేతనాల అమలు కోసం ఐఎఫ్‌టీయూ చేసే ఆందోళన కార్యక్రమాలకు కాంట్రాక్ట్ కార్మికులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి జాఫర్, అజయ్, కనుకయ్య, సురేందర్ ఉన్నారు.

ఆకట్టుకున్న దీపాలంకరణ పోటీలు



దీపాలంకరణలను పరిశీలిస్తున్న సేవా అధ్యక్షురాలు ఎల్ మాలతి

శ్రీరాంపూర్: ఈ నెల 23న జరిగే సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీరాంపూర్‌లోని సీఈఆర్ క్లబ్‌లో మంగళవారం రాత్రి మహిళలకు దీపాలంకరణ పోటీలు నిర్వహించారు. రంగురంగుల ముగ్గులు వేసి వాటిని దీపాలతో అలంకరించారు. ఉత్తమ దీపాలంకరణ చేసిన వారికి ప్రథమ, ద్వితీయ స్థానాలతో పాటు 10 కన్సోలేషన్ బహుమతులు ఈ నెల 23న ప్రగతి మైదానంలో జరిగే ఆవిర్భావ వేడుకల్లో అందజేస్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఏరియా సేవా అధ్యక్షురాలు మాలతి, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచీ సెక్రెటరీ ఎస్కే బాజీసైదా, సీనియర్ పీవోలు కాంతారావు, శంతన్, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

బొగ్గుబాయి వార్తలు

ఆర్కే 7 గనిపై మల్టీ డిపార్టుమెంట్ సమావేశం

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 7గనిపై మల్టీ డిపార్టుమెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. గనిపై బుధవారం జరిగిన కార్యక్రమంలో కమిటీ కన్వీనర్, ఎస్‌ఓటు జీఎం సత్యనారాయణ పాల్గొని ప్రసంగించారు. సంస్థ స్థితిగతులపై అవగాహన కల్పించారు. ఉత్పత్తి లక్ష్యాల సాధన, భూగర్భంలో వస్తున్న నష్టాలు, సంస్థ భవిష్యత్తు సవాళ్లు వివరించారు. ఉద్యోగుల నుంచి అభిప్రాయాలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఏరియా రక్షణాధికారి శ్రీధర్ రావు, ఏజీఎం మురళీధర్, డీజీఎం(పర్సనల్) అరవిందరావు, డీజీఎం(ఐఈడీ) చిరంజీవులు, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు వీరభద్రయ్య, కొట్టె కిషన్‌రావు, సారయ్య, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, గని మేనేజర్ తిరుపతి, రక్షణ అధికారి కొట్టె రమేశ్ పాల్గొన్నారు.

సింగరేణి సూపర్ బజారు వెంటనే తెరవాలి

బెల్లంపల్లి: బెల్లంపల్లిలో అర్థాంతరంగా మూసివేతకు గురైన సింగరేణి సూపర్ బజారును వెంటనే తెరవాలని టీఎస్‌టీయూసీ బెల్లంపల్లి ఏరియా నాయకుడు టి.మణిరాంసింగ్ డిమాండ్ చేశారు. బజారు ఏరియాలో ఉన్న సింగరేణి సూపర్ బజార్ ఎదుట బుధవారం నిరసన తెలిపారు. వెంటనే సూపర్ బజారును తెరవడానికి చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఆందోళనలు సాగిస్తామని హెచ్చరించారు. నాయకులు నారాయణ, మల్లయ్య, పాండే, తిరుపతి, వంశీ, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

శ్రీరాంపూర్: ఈ నెల 23న ప్రగతి మైదానంలో జరిగే సింగరేణి ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని శ్రీరాంపూర్ జీఎం ఎల్వీ సూర్యనారాయణ తెలిపారు. జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాల్‌లో బుధవారం ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉదయం 9:30గంటలకు జీఎం కార్యాలయంలో జెండా ఆవిష్కరణ అనంతరం, 11గంటలకు ప్రగతి మైదానంలో స్టాల్స్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సివిల్, వర్క్‌షాప్ డిపార్టుమెంట్ అధికారులు దీనికి కావాల్సిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్‌ఓటు జీఎం సత్యనారాయణ, డీజీఎం(పర్సనల్) అరవిందరావుతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

వాహనాలు తనిఖీ

బెల్లంపల్లిరూరల్: మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమీపంలో బుధవారం సీఐ అఫ్జలొద్దీన్ ఆధ్వర్యంలో తాళ్లగురిజాల పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. తాళ్లగురిజాల ఎస్సై రమేష్ వాహనాల నిశిద్ధ తనిఖీ చేశారు. ధృవీకరణ పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు.

ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ

తాండూర్: మండలంలోని మాదారం టౌన్‌షిప్‌లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణానికి ఎంపీడీవో శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సూరం రవీందర్‌రెడ్డి బుధవారం భూమిపూజ చేశారు.

చర్యలు తీసుకోవాలి

లక్సెట్టిపేట: మండలంలో నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యార్థి జనసమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

యాదవ సంఘం మండల కార్యవర్గం

జైపూర్: భీమారం మండల యాదవ సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోల కిష్టయ్య ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, గౌరవ అధ్యక్షుడిగా తువ్వ తిరుపతి, ఉపాధ్యక్షులుగా కొమ్ము విజయరాజు, కేశవేణి పున్నం, ప్రధాన కార్యదర్శిగా రాపల్లి రాజన్న, కోశాధికారులు దారవేణి తిరుపతి, కుమార్‌లను ఎన్నుకున్నారు.

ధ్యానంతో ఒత్తిడి దూరం

దండేపల్లి: ధ్యానం చేయడం ద్వారా మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవచ్చని, హార్ట్ ఫుల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ శిక్షకులు పవన్‌కుమార్, రామచంద్ర మిషన్ శిక్షకులు శ్రీహరి, ఈశ్వరయ్య విద్యార్థులకు ధ్యానం గురించి బుధవారం వివరించారు.

‘అరెస్టును ఖండిస్తున్నాం’

మంచిర్యాలరూరల్(హాజీపూర్): పంచాయతీ కార్మికులు, విద్యార్థి నాయకుల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గద్దం సదానందం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సమ్మెకు సంఘీభావం

మంచిర్యాలఅగ్రికల్చర్: సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మెకు మద్దతుగా బధవారం బహుజన సమాజ్‌వాది పార్టీ (బీఎస్పీ), యూఎస్‌ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు కాదాస్ రవీందర్, ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లేశం మాట్లాడారు. ప్రభుత్వం సానులకులంగా స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.